# వర్కట్పల్లి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

ఆశీర్వదించండి అభివ ృద్ధి చేస్తాంకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీమిడి శైలజ లింగారెడ్డివలిగొండ డిసెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి నాపై నమ్మకంతో బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తా అని వరకట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి శైలజ లింగారెడ్డి అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పైల్వాన్ పురం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్లపద్మ మోహన్ రెడ్డివలిగొండ డిసెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని మండల పరిధిలోని పైల్వాన్ పురం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ పద్మా మోహన్ రెడ్డి అన్నారు. గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రభుత్వంపై పోరాటం చేసి గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు. గ్రామ అభివ ృద్ధి నా ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ మోహన్ రెడ్డి,ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, బోక్క చంద్రశేఖర్ రెడ్డి ,గూడూరు నర్సిరెడ్డి, శ్రీశైలం రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కులమత ఆర్థిక అసమానతలు లేని సమాజం రాజ్యాంగం లక్ష్యం

మామిడి వెంకట్ రెడ్డి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పిలుపు వలిగొండ డిసెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధిమానవ హక్కుల దినోత్సవం సందర్భంగా లోతుకుంట మోడల్ స్కూల్ న్యాయ విజ్ఞాన సదస్సు కుల, మత, లింగ, ప్రాంతీయ, ఆర్థిక,అసమానతలు లేని సమాజం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించడం జరిగిందని సమాజంలో అసమానతలు నిర్మూలించేందుకే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19,21 24, పెట్టారని లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను,వినియోగించుకోవాలని ఆయన అన్నారు. బుధవారం నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ - యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల - లోతుకుంట నందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ రహిమున్నిసా బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లీగల్ సర్వీసెస్ ప్యానల్ లాయర్ బర్ల డేవిడ్. ఈ కార్యక్రమం నందు మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో, ఆటలు, పాటలు లో ముందుంటు అన్నింటుపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మానవ హక్కుల విషయంలో ఎలాంటి ఇబ్బందులూ ఎదురైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కేంద్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బ ృందం తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవ సర్పంచులకు ధ్రువపత్రాలు అందజేసిన ఎన్నికల అధికారి

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండల్ పరిషత్ ఆఫీసులో స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవమైన సర్పంచులకు ధ్రువపత్రాలు అందజేశారు. కొయ్యలగూడెం ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిజర్ బాబు ఎన్నికైన ఎల్లంబావి సర్పంచ్ గంజి వనజా క ృష? మరియు సర్పంచ్ గా ఎన్నికైన రెక్కల మహేందర్ రెడ్డి కి ధ ృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం వారి అభిమానులు సర్పంచులకు సత్కరించారు. సర్పంచులు గంజి వనజా క ృష? మరియు రెక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము తమ గ్రామాల అభివ ృద్ధికి తమ వంతు బాధ్యతగా క ృషిచేసి గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,పెద్దగోని రమేష్,బొబ్బిళ్ళ మురళి,కంది భూపాల్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్,గోశిక వినయ్,బడుగు శ్రీనివాస్,గోశిక రవి,కాంశెట్టి చంద్రశేఖర్,ఎల్లం బావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి





మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డివలిగొండ డిసెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధిపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. వలిగొండ మండల సంగెం, వర్కట్పల్లి ,జాలు కాలువ, నాగారం, లింగరాజుపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే గ్రామాలలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.రాబోయే ది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వం ఏర్పడగానే గ్రామాలకు మరిన్ని నిధులు మంజూరు చేసి ఈ ప్రాంతాన్ని మరింత అభివ ృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంగె%శీ% సర్పంచ్ అభ్యర్థి తాడూరి లలితా కేసరి రాంరెడ్డి కాసుల క ృష? వరికుప్పల మల్లేశం సురకంటి వెంకట్ రెడ్డిబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొన్నారు.



# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 10: మెదక్ జిల్లా. శివంపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా వారాల గణేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో బ్యాటు గుర్తుపై ఓటు వేసి వార్ల గణేష్నినినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో బ్యాటు గుర్తుపై ఓటు వేసి వార్ల గణేష్ ని గెలిపించాలని శివంపేట గ్రామంలోని వాడవాడల బ్యాటు గుర్తుకే మన ఓటు అని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11
డిసెంబర్2025

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్.



ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు స్వేఛ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేఛ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ కేంద్రాలు, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు- 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538.ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి క్రాస్ రోడ్,తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనగదు : 03 కేసు లలో 6,84,910 లక్షలు సిజ్‌లిక్కర్ సంబందించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ 8,57,553గంజాయి 03 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87,000పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30,000 మొత్తం విలువ 16,59,463 రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01 ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగింది.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 35 గన్ లైసెన్లు కలిగినటువంటి 34 మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగింది. 01 ట్రాన్స్ఫార్ చేయడం జరిగింది. 30 లైసెన్సులు 47 గన్స్ బ్యాంకులకు సంబంధించినవి కలవు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ -02, ఏసీపీ -06, సీఐ-30,ఎస్ ఐ లు - 95, ఏఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్- 270, కానిస్టేబుల్ - 520, హోం గార్డ్స్ - 240, ఆర్మ్డ్ సిబ్బంది - 170, క్యూఆర్ టి టీమ్స్ - 72, మిగతా సిబ్బంది -200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, దైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



## తీగుల చందయ్య బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల మండలం చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తీగుల చంద్రయ్య బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండని చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డోర్ పోస్టర్స్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ప్రధాన కార్యదర్శి తీగుల బాలరాజు గ్రామ మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, సర్పంచ్ అభ్యర్థి తీగుళ్ల చంద్రయ్య,గడ్డం సత్తయ్య, ఉదర రమేష్,దోర్నాల శ్రీనివాస్,చెక్క రాజు,చీమకల్లు మహేష్,డొప్ప కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ఉప్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్

భీమారం మండలం ప్రజాగొంతుక ప్రతినిధి:భీమారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామం లో వాడ వాడలా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతానన తెలిపారు. గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తున్నారు.

## వలిగొండలో దూకుడు పెంచిన బిఆర్ఎస్



మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రాకతో ఊపందుకున్న ప్రచారం వలిగొండ డిసెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి రాకతో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్ ఆ పార్టీ నాయకులు కొంత జోష్తో కనిపించారుమాజీఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి బుధవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొని వలిగొండ సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్ బీసీ బిడ్డ మీ బిడ్డ వలిగొండ ప్రజల అందరితో మమేకమై రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి అని అందుకే ఈ యొక్క అవకాశం రమేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



-ఐనవోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధు గౌడ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)హన్మకొండ జిల్లా,ఐనవోలు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బొల్లెపెల్లి మధుగౌడ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో పాటు ఇంటింటి ప్రచారం చేస్తూ జోరుగా అభ్యర్థి బొల్లెపెల్లి మధుగౌడ్ పై నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లెపెల్లి మధు గౌడ్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,మార్నేని రవీందర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.నేను అతి చిన్న వయసు నుండే కష్టాలు ప్రజల కష్టాలు చూస్తూ పెరిగినవాన్ని గతంలో ఎంపిటిసిగా పనిచేసిన అనుభవంతో సర్పంచ్ గా పోటీకి సిద్ధమై వచ్చాను.కాంగ్రెస్ పార్టీ పథకాలే నన్ను గెలుపు దిశగా దూసుకుపోతున్నాయి అధిక మెజార్టీతో మా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మార్నేని రవీందర్ రావు కి అధిక మెజార్టీ ఇచ్చి చూపిస్తానని అన్నారు.లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లెపెల్లి మధుగౌడ్ అని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో లేడీ పర్సు గుర్తుపై ఓటు వేసి బొల్లెపెల్లి మధుగౌడ్ ని గెలిపించాలని ఐనవోలు గ్రామంలోని వాడవాడల లేడీ పర్సు గుర్తుకే మన ఓటు అని భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధు గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఇటీవల నూతనంగా వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమతులైన వరంగల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయ్యూబ్ ను బుధవారం 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జానీ తేనేటి విందు కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా 14వ డివిజన్ తూర్పాటి సులోచన సారయ్య.సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శాలువతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అయ్యూబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నేను చేసిన సేవలు గుర్తించి నాకు ఈ పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలకు ఏఐసీసీ మీనాక్షి నటరాజ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు దక్కుతుంది అనడానికి నా జిల్లా అధ్యక్ష పదవిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎండీ జావీద్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్ర చారి,ఖయ్యూం,సోహెల్,ఎస్సార్ నగర్ మాజీ అధ్యక్షుడు పల్లకొండ చందు,ఎండి యూసుప్,ఎండీ ముక్తార్,నల్ల మహేష్,కాశెట్టి కమలాకర్,బండ్ల సురేందర్,దస్రు నాయక్,వడ్లకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక-లింగరాజ్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్ ):హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలంలో వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండలంలోని ముల్కల గూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు,46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ ఇన్చార్జిలుగా నియమించిన క్రమంలో ఉదయం 8 గంటల నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ముల్కల గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక-లింగరాజ్ కత్తెర గుర్తుతో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు జున్ను ఐలయ్య,జక్కుల రమేష్,సకినాల భాస్కర్,చీమల కుమార్,ఎండిగమల్లయ్య ,జెట్టి సదానందం,శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు పసునూరి ప్రశాంత్,పుల్ల అనిల్,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11 డిసెంబర్2025



## అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేత

అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ సంతోష్ కుమార్‌ను కలిసిన ఏఐటియుసి నాయకులు రాజేంద్రనగర్. ప్రజా గొంతుకషంషాబాద్: స్థానికంగా పేరొందిన అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ సంతోష్ కుమార్‌ను ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా పవిత్ర ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి దయవల్ల అందరికీ ఆరోగ్యం, శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మా అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్‌లో పిల్లల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నాం. ముఖ్యంగా కార్మిక కుటుంబాలకు అవసరమైన చికిత్సల్లో ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు.అనంతరం ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ "అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయి. ఈ సేవా కార్యక్రమానికి అండగా నిలిచిన హాస్పిటల్ యజమాన్యానికి, ముఖ్యంగా డాక్టర్ సంతోష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఈ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని, డాక్టర్ సంతోష్ కుమార్‌కు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు, మేధావులకుప్రత్యేకనమసుమాంజలు

గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనంత రాణి జయ గౌడ్ ప్రజా గోంతుక న్యూస్,చిన్నంబావి, డిసెంబర్ 10:–చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా అనంత రాణి జయ గౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం సాధించేలా మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను పేరు పేరునా కోరుచున్నాను.కులాల అతీతంగా, రాజకీయాల కు అతీతంగా, ఎక్కడ అన్యాయము జరిగిన, ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఉన్న ఎదిరించే మనస్తత్వం ఉన్న వ్యక్తులం, నిత్యం ప్రజలలో సేవ చేయాలన్న దృక్పథం ఎవరు పిలిచినా ఆప్యాయంగా పలికే నాయకులం, ఎవరికి ఆపద వచ్చినా నేనునా నంటూ అక్కున ఆదుకుంటున బహుజన ముద్దు బిడ్డ అనంత రాణి జయ గౌడ్ ఎలాంటి కల్మషం లేని మృదు స్వభావి కష్టం నమ్ముకున్న కష్టజీవి ఒక్కరి కోసం కాదు ఊరి ప్రజలందరి కోసమంటూ గ్రామ ప్రజలకు నిత్యం తలలో నాలుకలా అందుబాటులో ఉంటూ నిత్యం గ్రామ ప్రజల సమిష్టి ఆస్తులను కాపాడుటకై అక్రమ దారులు ప్రశ్నిస్తూ దొంగల గుట్టును ప్రజల ముందు ఉంచి ఎదిరించి అక్రమ దారులకు వెన్నులో వణుకు పుట్టించిన సరైన ఎదిరించే దమ్మున్న మన అనంత రాణి జయగౌడ్ ఉంగరం గుర్తుపై అమ్మాయిపల్లి గ్రామ సర్పంచిగా మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి అనంత రాణి జయ గౌడ్ గారికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతొ గెలిపించగలరు అని పేరు పేరునా గ్రామ ప్రజలను కోరుచున్నాను.

## మండల కేంద్రానికి 108 అంబులెన్స్ సేవలు సంవత్సరం పూర్తి





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, డిసెంబర్ 10:– చిన్నంబావి మండల ఎంపీడీవో గారు అంబులెన్స్ ను పరిశీలించి అందులోని పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో మండల ఎంపీడీవో మరియు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి, మరియు జిల్లా కోఆర్డినేటర్ మహబూబ్, మండలంలోని ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్న 108 కి కాల్ చేసి వీటి సేవలు వినియోగించుకోవాలని కోరారు. మండలంలోని ఈవిధ గ్రామాల ప్రజలు 24/7 ఈ అంబులెన్స్ ఎంపీడీవో ఆఫీస్ దగ్గర అందుబాటులో ఉంటది ఇప్పుడు ప్రజలు ఉపయోగించుకోవాలి. అంబులెన్స్ సంవత్సర కాలంలో 1000 కి పైగా అత్యవసర సేవలు అందియడం జరిగింది.ట డెలివరీ, యాక్సిడెంట్, పాము కాటు, లాంటి ఎన్నో అత్యవసర కేసులుఈ మండల ప్రజలు వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో అక్కడి సిబ్బందిని ఎంపిడిఓ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది మరియు అంబులెన్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## రమణారెడ్డి ఇంకా లేరు

జోగులాంబగద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండల పరిధిలోని చిన్న తాంద్రపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఉపాధ్యాయులుగా వీధులు నిర్వహి స్తున్నారు. అలాగే ఉండవెల్లి మండలం ఇటికలపాడు గ్రామానికి చెందిన రమణా రెడ్డి(55) నిన్న పురుగుల మందు తాగారని సమాచారం. మరియు మంగళవారం జిల్లా జనరల్ హాస్పిటల్ గద్వాల లో చికిత్స పొందుతూ..మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు తరలిం చారు. అక్కడనుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.



## భౌతిక దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ సెక్షన్ నందు విద్యుత్ సంస్థలో పనిచేయుచున బానాల వెంకటయ్య (లైన్ ఇన్స్పెక్టర్) సి.హెచ్ బాల నర్సింహ (ఏఎల్ఎం) మరియు జెల్ల విష్ణు (ఆర్టిజన్) ఉద్యోగులు మసీదుగూడెం అనే గ్రామంలో బకాయిపడ్డ విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్న క్రమంలో సామ సత్తిరెడ్డి అనే రైతు విద్యుత్ బిల్లు చెల్లించనియడల అతని యొక్క విద్యుత్తు కనెక్షన్ ను తొలగిస్తున్న సందర్భంలో ఆ రైతు ఆవేశంతో విద్యుత్తు సిబ్బంది ఆయన వెంకటయ్య(ఎల్ఐ)బాల నరసింహ (ఎఎల్ఎమ్) విష్ణు (ఆర్టిసన్) లను దుర్భాషలాడి భౌతిక దాడులకు పాల్పడడం జరిగింది దాని మూలంగా ఉద్యోగులు గాయాలపాలు అవ్వడం జరిగింది ఈ విషయంపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తరఫున డివిజన్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ కి వినతి పత్రం సమర్పించి అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు సోమేశ్వర్ రెడ్డి, భూషన్, శ్రీనివాస్, సూర్యనారాయణ ,అక్బర్, షకిల్ బేగ్, కల్లూరి శ్రీనివాస్, ప్రభాకర్ శ్రీరామ్ రెడ్డి ,సురేందర్ రెడ్డి , బాబ జాన్ ,గణేష్ శ్యామ్, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది



## ఐనవోలు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశీ గౌడ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశి గౌడ్ అన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. గత 10 సంవత్సరాల లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మన్నలు పొందింది.గ్రామాలలో మా బిఆర్ఎస్ స్వర్ణయుగం చేసింది.మిషన్ కాకతీయ ఇంటింటి నీరు,రైతుబంధు,కళ్యాణ లక్ష్మి,బిసి బంధు,దళిత బంధు పథకాలు ప్రవేశపెట్టి ప్రజల దీవెనలు ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.నేటి అధికార ప్రభుత్వం గ్రామాలను చిమ్మటి చీకటి చేస్తూ శుద్ధ అధికారాలు చేసింది. కార్మికుల జీతాలు లోపించి ప్రజలకు విష జ్వరం లోపించి ప్రభుత్వ స్కూల్లో మూతపడే దిశగా ఉంది ప్రైవేట్ స్కూల్ లకు అందలమెక్కిస్తున్నారు.గ్రామాలలో గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రభుత్వంపై పోరాటం చేసి గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.యువకునిగా విద్యావంతునిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనుభవంతో మా గ్రామ అభివృద్ధి కోసం ఉద్యోగం వదిలి వచ్చాను.గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాల్ - మర్రిగూడ ప్రధాన రహదారిపైఎఫ్ ఎస్ టి టీం,తనిఖీలు

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ – మాల్ ప్రధాన రహదారిపై బుధవారం రాజపేట తండా వద్ద ఎఫ్ ఎస్ టి,టీం సభ్యులు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు డిప్యూటీ తహసిల్దార్ నిర్మల దేవి ,శ్రీను నాయక్ జహీరుద్దీన్ పాల్గొన్నారు.

## పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు.



– జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పోలింగ్ ముందు రోజు మరియు పోలింగ్ రోజు విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే గద్వాల, ధరూర్, గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నట్లు తెలిపారు. రెండవ విడతలో ఐజ, మల్దకల్, రాజోలి, వడ్డేపల్లి మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే ఆలంపూర్, ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవల్లి మరియు మానవపాడు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## పంచాయతీల ఎన్నికల నేపథ్య లో పలు విజ్ఞప్తులు చేసిన స్థానిక సీఐ అశోక్ రెడ్డి ..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్/10అశ్వాపురం: పోలింగ్ సిఐ అశోక్ రెడ్డి.కేంద్రాల వద్ద 163 సెక్షన్, బి.ఎన్.ఎస్.ఎస్ అమల్లో ఉంటుందని, 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు ఉండటంతో ప్రజలు అనవసరంగా గుమిగూడకూడదని తెలిపారు.పోలింగ్ కేంద్రాల లోపల సెల్ పోన్ లు, వాటర్ బాటిల్లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు వంటి వస్తువులకు అనుమతి ఉండదని స్పష్టంచేశారు. క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలని ఓటర్లను కోరారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగా తమ ఐడి కార్డులు తీసుకురావాలని సూచించారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో బయట వ్యక్తులు గ్రామాల్లో ఉండకూడదని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు సిఐ తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నాకా బందీ తనిఖీల్లో 173 వాహనాలు సీజ్:వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్) :గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా 57 ముఖ్యమైన ప్రాంతల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9గంటల పోలీసులు నిర్వహించిన నాకా బందీ తనిఖీల్లో పోలీసులు మొత్తం 8259 వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేని 173 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ఇందులో 9 కార్లు,158 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు,ఒక ట్రాక్టర్ సీజ్ చేయబడ్డాయి.అలాగే ఈ తనిఖీల్లో అక్రమ మద్యం సంబంధించి మొత్తం 7 కేసులు నమోదు చేసి ఒక లక్ష 18 వేల రూపాయల మద్యంతో పాటు మూడు లీటర్ల గూడంబా,లక్ష యాభై వేల రూపాయల నగదు,ఎలాంటి అనుమతులు లేకుండా వాహనంలో రవాణా చేస్తున్న 49వేల రూపాయల విలువ గల బాణాసంచా పోలీసులు స్వాధీనం చేసుకోగా,ట్రాఫిక్ పోలీసులు ఐదు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.వీటితో పాటు మడికొండ పోలీసులు భట్టుపల్లి గ్రామంలో తనిఖీల్లో మిస్సింగ్ కేసులో కనిపించకుండా పోయిన ఒక వ్యక్తిని పోలీసులు గుర్తించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.



## శ్రీ భావన ఋషి కళానికేతన్ చౌటుప్పలనూతనకార్యవర్గఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)శ్రీ భవనా ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గౌరవ అధ్యక్షుడు గోశిక బిక్షపతి,అధ్యక్షులు బడుగు బాలరాజుఉపాధ్యక్షులు బడుగు సావిత్రి,గంజి మార్కండేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, సహాయ కార్యదర్శి సీత తిరుమలేష్, ఆర్థిక కార్యదర్శి పోలోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శి దోర్నాల శంకరయ్య,కార్యవర్గ సభ్యులుగా కోణం వినోద, ముషం ప్రమీల, బొబ్బాది సింహాచలం, గోశిక బాల నరసింహ, దారా హరికుమార్, మార సంగమేశ్వర్ , రుద్ర యాదగిరి, గోశిక భాస్కర్, వనం హరి, బడుగు చరణ్ తేజ్ , ఎంపిక కావడం జరిగినది



## తాసిల్దార్ మనిధర్ ఈనెల 17 తారీకు వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది అని అన్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్/10అశ్వాపురం మండలం తాసిల్దార్ మనిధర్ ఒక ప్రకటనలో తెలిపారుఅలెర్ట్ మెసేజ్ :ఎన్నికల కోడ్ ఈ నెల 17 వరకు అమలులో ఉన్నందున.. రేపు అశ్వాపురం మండలం లో మొదటి విడత లో జరుగుతున్న పంచాయతీ ఎలక్షన్ లలో గెలిచిన సర్పంచ్. వార్డు మెంబర్ లు కానీ వారి అనుచరులు కానీ ఎవరు ఊరేగింపులు, ఉత్సవాలు జరుపడానికి వీలు లేదు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఎవరు అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.తహసీల్దార్, అశ్వాపురం



## ఈ ఒక్క అవకాశం నాకు కల్పించండి.

## గ్రామాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే రెండు గ్రామాలను అభివృద్ధి చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని నక్కవానిగూడెం సదాశివపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కన్రాజ్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉందని వారికోసం రెండు గ్రామాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేపిస్తానని, గ్రామం ని ఎప్పటికీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలు వచ్చిన ఈ అవకాశాన్ని నాకు కల్పించి నాకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



## మన్నాన్పల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం స్థానిక ఎన్నికల ప్రచార వేడి రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, మన్నాన్పల్లి గ్రామం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గీస సందీప్ ప్రజల మధ్య విశేష ఆదరణను సంపాదిస్తున్నారు. మన్నాన్పల్లి గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారమే తన ముఖ్య లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనన్ను గెలిపిస్తే మన్నాన్పల్లిగ్రామానికి ఏదైనా అత్యవసరంగా ఆరోగ్య సమస్య ఏర్పడితే ఎంతోకాలంగా అవసరమైన అంబులెన్స్ సేవను తీసుకొస్తా. గ్రామ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పడుతున్న ఇబ్బందులను గమనించి, దీనిని నా ప్రథమ కర్తవ్యంగా తీసుకున్నాను అని ప్రకటించారు.గ్రామంలో ఆరోగ్య సదుపాయాల లోపం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, రోగులను సమీప పట్టణాలకు తరలించడానికి సకాలంలో వాహనం అందక ప్రాణనష్టం జరిగే పరిస్థితులు ఉన్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అంబులెన్స్ ఏర్పాటు మాత్రమే సరైన మార్గమని అభిప్రాయపడ్డారు. గ్రామానికి తపస్ పెల్లి రిజర్వాయర్ నుండి మండలంలో కొన్ని గ్రామాలకు కాలువ ద్వారా నీళ్లు వస్తుండగా తమ గ్రామంలోని చెరువు నిండక ఇబ్బందుల అవుతుందని ఆ నీరు మన్నించే ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.ప్రచారంలో పాల్గొన్న యువత, మహిళలు, గ్రామ పెద్దలు సందీప్‌కు తమ మద్దతు ప్రకటిస్తూ, గ్రామ అభివృద్ధికి పనిచేసే నాయకుడిగా చూస్తున్నట్లు ఆయన తెలిపారు.గ్రామంలో రహదారులు, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ మరియు ఆరోగ్య సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని సందీప్ భరోసా ఇచ్చారు.

## మమ్మల్ని ఆశీర్వదిస్తే..

## గ్రామాని మండలం చేసి మూడు ఎకరాల భూమి ఇస్తా..



ప్రజా గొంతుక బచ్చన్నపేటమండలంలోని కొన్నే గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా సప్న సాగర్ ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామాన్ని మండలం గా ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని మండలం గా ఏర్పాటు కు కృషిచేసి , మండలం కోసం మూడు ఎకరాల స్థలం విరాళంగా ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో జడ్పిటిసిగా బాధ్యతలు నిర్వహించామని గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలో తమకు తెలుసునని ఈసారి తమను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఇబ్బంది లేకుండా చేస్తామని మరియు అండర్ డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.



## ఇంటింటికి ప్రచారంలో గంధ మల్ల ఆనంద్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చనపేట గ్రామంలో గంధ మల్ల ఆనంద్ ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మమ్మల్ని గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఒక్కసారి తనకు వచ్చిన లేడి పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. తన తండ్రి గంధ మల్ల ఇస్తారీ గతంలో సర్పంచిగా గ్రామానికి సేవలు చేసిన రోజులు గుర్తు చేశారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న బోయిని కొండ స్వామి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సాల్వపూర్ గ్రామ స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా బరిలో ఉన్న బోయిని కొండస్వామి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని యువకునిగా తనకు ప్రజలు అవకాశం కల్పించాలని తన ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను వేడుకుంటున్నారు. గ్రామంలోని అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి మార్గం చూపుతానని ప్రజలకు తెలియజేశారు. ఈ ఒక్క సారి తనకు అవకాశం కల్పించాలని, మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.